క్లుప్తంగా

యువత సేవా కార్యక్రమాలకు ముందుండాలి

● వైఎస్సార్ సీపీ యువనేత బాలినేని ప్రణీత్‌రెడ్డి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన బాలినేని ప్రణీత్‌రెడ్డి

ఒంగోలు సిటీ: రక్తదానం చేయడం, తదితర సేవా కార్యక్రమాలలో యువత ముందుండాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు బాలినేని ప్రణీత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకుడు దొంత శ్రీను ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రణీత్‌రెడ్డి, రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రకాష్ హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో దింత శ్రీను, కోసూరి శ్రీదేవి, సుజాత, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బైక్ యాత్రికునికి బాలినేని శచీదేవి ఆశీస్సులు



అమర్‌నాథ్‌రెడ్డితో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి, శ్రీకావ్య

ఒంగోలు: పేద ప్రజలు సంతోషంగా ఉండాలన్నా.. వారి ఇళ్లలో సంక్షేమం కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని అవగాహన కల్పిస్తూ వైఎస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం కొత్తపేటకు చెందిన రామిరెడ్డి అమరనాథరెడ్డి బైక్ యాత్ర నిర్వహిస్తున్నారు. గత జనవరి 27వ తేదీ బైక్ యాత్ర ప్రారంభించి ఇప్పటివరకు 66 నియోజకవర్గాలు పూర్తిచేసుకుని 67వ నియోజకవర్గమైన ఒంగోలు చేరుకున్నాడు. స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి చేరుకుని బాలినేని శచీదేవి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా శచీదేవి, శ్రీకావ్యలు అతని యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. తప్పకుండా ఆకాంక్ష ఫలిస్తుందని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. అమరనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఫార్మాసిటీలో తనకు నెలకు రూ.40 వేలు జీతం వచ్చేదని, భార్య, ఏడాది వయసున్న కూతురు ఉన్నారని తెలిపారు. పేదలకు మేలు చేసే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని భావించి తన వంతు కర్తవ్యంగా బైక్ యాత్ర చేపట్టినట్లు తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

● దుస్తులు పంపిణీ చేసిన మేయర్ గంగాడ సుజాత



దుస్తులు పంపిణీ చేస్తున్న మేయర్ గంగాడ సుజాత

ఒంగోలు సెంట్రల్: సమాజంలో పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. స్థానిక కార్యాలయంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. సమాజం ఆరోగ్యవంతంగా ఉండేందుకు పారిశుధ్య కార్మికులు తమ వంతుగా చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. కార్మికులకు ఏవైనా సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పిచ్చయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాబ్జి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పీవీ నరసింహారావు కాంస్య విగ్రహం ఊరేగింపు

ఒంగోలు మెట్రో: మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని గురువారం సాయంత్రం 4.30 గంటల నుంచి స్థానిక మంగమూరు రోడ్ బైపాస్ కూడలి నుంచి రంగారాయుడు చెరువు కూడలి వరకు ఊరేగించనున్నట్లు విగ్రహం నిర్మాణ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో విగ్రహదాత, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పాల్గొని కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చీమకుర్తిలో విద్యుత్ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

చీమకుర్తి: విద్యుత్ శాఖకు చెందిన విజిలెన్స్ అధికారులు బుధవారం చీమకుర్తిలోని పలు ప్రాంతాల్లో దాడులు చేశారు. విజిలెన్స్ ఈఈ కట్టా వెంకటేశ్వర్లు, ఆపరేషన్స్ ఈఈ అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో అధికారులు 39 బృందాలుగా విడిపోయి 3,250 విద్యుత్ సర్వీస్‌లను తనిఖీ చేశారు. 7 సర్వీస్‌లు నేరుగా కరెంటు వాడుకుంటున్నట్లు, 73 సర్వీస్‌లు అదనపు లోడుతో కరెంటు వాడుకుంటున్నట్లు తనిఖీలలో గుర్తించారు. వారిపై రూ.4.57 లక్షల అపరాధ రుసుం విధించినట్లు చీమకుర్తి ఏఈఈ వీ శ్రీనివాసరావు తెలిపారు.

రెండో విడతలో 4 వేల ఇళ్ల పట్టాలు



మాట్లాడుతున్న ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి



ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, శచీదేవి దంపతులను సన్మానిస్తున్న వైఖానస సంఘ సభ్యులు

- కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ ఇళ్ల స్థలాలు
- ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌కూ సహకరిస్తా
- స్వార్థం కోసమే చంద్రబాబు పొత్తు రాజకీయాలు
- జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక కట్టగట్టుకుని వస్తున్నారు
- గుణపాఠం చెప్పేందుకు ప్రతిఒక్కరూ సిద్ధం కావాలి
- ప్రకాశం జిల్లా వైఖానస సంఘ ఆత్మీయ సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి
- వైఖానస ఆశ్రమానికి తన వంతు సాయంగా రూ.10 లక్షలు అందిస్తానని ప్రకటన

ఒంగోలు: ఒంగోలు నగరంలో సొంతిళ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్లు నిర్మించే కార్యక్రమంలో భాగంగా ఇటీవల సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 20,840 మంది పట్టాలు పంపిణీ చేసినట్లు ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులుంటే దరఖాస్తు చేసుకోవాలని, రెండో విడతలో 4 వేల మందికి పట్టాలిచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. అందుకు భూమి కూడా సేకరించినట్లు చెప్పారు. బుధవారం స్థానిక వేమూరి లక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ప్రకాశం జిల్లా వైఖానస సంఘం ఆత్మీయ సమావేశానికి బాలినేని శ్రీనివాసరెడ్డి, శచీదేవి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ వైఖానస ఆశ్రమానికి గతంలో శంకుస్థాపన కూడా తానే చేశానని గుర్తుచేసుకున్నారు. ఆ తర్వాత తనను ఎవరూ సంప్రదించలేదన్నారు. తాజాగా సంప్రదించిన మేరకు ఆర్థిక సాయం విషయానికి సంబంధించి తన వంతుగా రూ.10 లక్షలు అందిస్తానని తెలిపారు. అంతేగాకుండా నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌కు కూడా తప్పకుండా సహకరిస్తానన్నారు. సంఘ సభ్యులు కోరినట్లు వైఖానస సభ్యులందరికీ ఒకేచోట ఇంటి పట్టాలిచ్చేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి...

అందరూ వైఎస్సార్ కుటుంబం చేసిన మేలు గుర్తుంచుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ప్రస్తుత రాజకీయాలు చూస్తుంటే విలువలు ఉండటం లేదన్నారు. 2014లో బీజేపీతో పొత్తుపెట్టుకున్న చంద్రబాబు, 2019లో బీజేపీని విమర్శించి నేడు మళ్లీ ఢిల్లీ వెళ్లి బీజేపీ కాళ్లావేళ్లాపడి పొత్తు పెట్టుకోవడాన్ని ప్రజలు గమనించాలన్నారు. కేవలం చంద్రబాబు స్వార్థం కోసం మాత్రమే పొత్తులు పెట్టుకుంటున్నారు తప్ప రాష్ట్ర భవిష్యత్తు కోసం కాదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేక పొత్తు పార్టీలన్నీ కూటమిగా దూసుకువస్తున్నాయన్నారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి కూటమికి గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని బాలినేని కోరారు.

వైఖానస సంఘం జిల్లా అధ్యక్షుడు పరాంకుశం కేశవాచార్యులు మాట్లాడుతూ ఆశ్రమానికి నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే బాలినేని చెప్పడం, అర్హులైన తమ సంఘంలోని పేదలకు ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పడం ఆనందంగా ఉందన్నారు. అక్కడ జగన్ అయినా, ఇక్కడ వాసన్న అయినా చెప్పారంటే చేస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 2024 ఎన్నికల్లో తమ ఆశీర్వాదం తప్పకుండా వైఎస్సార్ సీపీకి ఉంటుందన్నారు. ప్రముఖ న్యాయవాది ఎంఏ శేషాచార్యులు మాట్లాడుతూ వంశపారంపర్య అర్చక వ్యవస్థను అడ్డుకుంటూ అప్పట్లో ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేయడంతో సుప్రీంకోర్టు వరకు అర్చకులు పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. కానీ, 2004లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్వ స్థితిని తీసుకువచ్చారన్నారు. సంబంధిత ప్రక్రియ కొనసాగుతున్న దశలో వైఎస్సార్ మరణంతో తీవ్ర ఆవేదన చెందామన్నారు. కానీ 2019లో బాధ్యతలు చేపట్టిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తండ్రికి తగ్గ తనయునిగా జీవో నంబర్ 439 తీసుకువచ్చి అర్చకులకు వంశపారంపర్య హక్కును కల్పించారని తెలిపారు. వైఎస్సార్ కుటుంబం ఎంతగా అండగా నిలిచిందో ప్రతి అర్చక కుటుంబానికి తెలుసన్నారు. అనంతరం బాలినేని దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన బాకా బ్రదర్స్ శివారెడ్డి, రమేష్‌రెడ్డి, ముల్లంగి రవీంద్రారెడ్డి, సీసీకేఆర్ లక్ష్మణ్‌కుమార్‌రెడ్డిలకు సంఘ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు గంజాం శ్రీనివాసమూర్తి, ఏపీబీ–ఎస్ఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కసూర్తి రంగ, డాక్టర్ పరాంకుశం హరిబాబు, బీవీ శేషాచార్యులు, కోశాధికారి ముప్పాళ్ల రాంబాబు, డీవీ కళ్యాణ్ చక్రవర్తి, నారాయణం వేణు, పరాంకుశం శ్రీనివాసాచార్యులు, పరాంకుశం రమానాథ్, మురికిపూడి త్రినాథాచార్యులు, నారాయణం వెంకట శేషాచార్యులు(దావగూడూరు), దేవయజనం శ్రీనివాస దీక్షితులు (కందుకూరు), కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శంకర శాండిల్య, భవనం శ్రీనివాసరెడ్డి, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, ఉప్పుగుండూరి శ్రీనివాసరావు, బొట్ల సుబ్బారావు, ఒంగోలు ఎంపీపీ పి.మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవన ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

గ్రామీణ స్థాయికి పరిపాలన

- ఆ ఘనత సీఎం జగన్‌దే
- సచివాలయ ప్రారంభోత్సవంలో మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలన ద్వారా సాకారమవుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున అన్నారు. బుధవారం మండలంలోని పోతవరం గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాల నూతన భవనాలను ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనలో సొంత గ్రామాల్లోనే రైతులు, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ పథకాలు, తదితరాలు అందించేందుకు గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాల వ్యవస్థలు ఏర్పాటు చేయడంతో అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ ప్రజలకు తాను నిరంతరం అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చినా తానే ముందుండి పరిష్కారం చూపించడానికి కృషి చేస్తానని అన్నారు. మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావాలంటే సంతనూతలపాడు నియోజకవర్గంలో తిరిగి వైఎస్సార్ సీపీ జెండా ఎగరవేయాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, టుబాకో బోర్డు డైరెక్టర్ మారెడ్డి సుబ్బారెడ్డి, లిడ్‌క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, ఎంపీపీ నల్లమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, సీనియర్ నాయకులు మారెళ్ల వెంకట శేషయ్య, ఇనగంటి వెంకటరమణారెడ్డి, సర్పంచ్ శీలం రేణుకా సురేష్, ఓబుల్‌రెడ్డి, కరణం రమేష్, డాకా అంజిరెడ్డి, ఉప్పుగుండూరు శ్రీనివాసప్రసాద్, మద్దిసాని నాగేశ్వరరావు, మాదాసు రాంబాబు, కొణిజేటి సురేష్, కందుల దానియేలు, సర్పంచ్‌లు వట్టిముక్కల శ్రీను, ఘట్టమనేని అశోక్, ఎంపీటీసీలు పొద పవన్, యనమల సుభాషిణ పాల్గొన్నారు.

ఐదేళ్లలో ఒంగోలు అభివృద్ధికి రూ.4,485 కోట్లు



స్థానికులతో మాట్లాడుతున్న బాలినేని శచీదేవి, శ్రీకావ్య

- ఇంటింటి ప్రచారంలో బాలినేని శచీదేవి, శ్రీకావ్య
- 6వ డివిజన్ గోపాలనగరంలో ప్రజల నుంచి విశేష స్పందన

ఒంగోలు: గడిచిన ఐదేళ్లలో ఒంగోలు నియోజకవర్గ అభివృద్ధికి రూ.4,485 కోట్లను వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఖర్చు చేసిందని, ఆ నిధులు తీసుకొచ్చిన ఘనత స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డికి దక్కుతుందని ఆయన సతీమణి శచీదేవి, కోడలు శ్రీకావ్య పేర్కొన్నారు. మహిళలతో మమేకం–స్త్రీశక్తితో శచీదేవి కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 6వ డివిజన్‌లోని గోపాలనగరంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ముందుగా గోపాలనగరం శ్రీకృష్ణుని గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రామాలయం, నాగార్పమ్మతల్లి ఆలయంతో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా అభివృద్ధికి కేటాయించిన నిధులు, సంక్షేమానికి కేటాయించిన నిధుల గురించి ప్రజలకు నేరుగా అవగాహన కల్పిస్తూ ఆ వివరాలతో కూడిన బ్రోచర్లను ఇంటింటికి పంపిణీ చేశారు. 2019 నుంచి 2023 వరకు.. అంటే కేవలం 53 నెలల్లోనే శాశ్వత అభివృద్ధికి రూ.1337.32 కోట్లు ఖర్చు చేయడంతో పాటు రూ.1704.65 కోట్లతో వివిధ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. నగరంలో ఎన్నడూ లేని విధంగా పేద, మధ్య తరగతి వారికి వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో రూ.6 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్లు, అందులో అధునాతన వైద్యంతో పాటు మంచి మందులు అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. ఆరామ క్షేత్రాలు, మన బడి నాడు–నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, రిమ్స్‌లో అధునాతన వైద్య సేవలు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం, మురికినీటి శుద్ధి పరికరాలతో పాటు ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఒక్క ఒంగోలు నియోజకవర్గంలోనే రూ.1,443 కోట్లను నేరుగా అందించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వాసన్నను అఖండ మెజార్టీతో గెలిపించాలని బాలినేని శచీదేవి, శ్రీకావ్య అన్నారు. వారి వెంట ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, ఆగ్రోస్ డైరెక్టర్ పురిణి ప్రభావతి, ఒంగోలు బుజ్జి, 6వ డివిజన్ కార్పొరేటర్ చల్లా తిరుమలరావు, వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నాగబాబు, ఒంగోలు ఏఎంసీ చైర్మన్ కొఠారి రామచంద్రరావు, 3వ క్లస్టర్ అధ్యక్షుడు బొమ్మినేని మురళి, కటారి సాయి, కటారి సాయి సంజీవ్, 5వ డివిజన్ కార్పొరేటర్ ఎందేటి పద్మావతి, 3వ డివిజన్ కార్పొరేటర్ గండు ధనలక్ష్మి, ఎందేటి వెంకట్రావు, 5వ డివిజన్ అధ్యక్షుడు చదలవాడ సత్యన్నారాయణరెడ్డి, జమ్ము శ్రీకాంత్, గుర్రం వెంకయ్య, ఆవుల జాలారాం, కటారి వెంకటేష్, పందరబోయిన పున్నారావు, తంజావూరు రాధ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా, నగర అధ్యక్షులు తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, బేతపూడి రాజేశ్వరి, సేవాదళ్ నగర అధ్యక్షుడు వల్లెపు మురళి, తూము పద్మ, రవణమ్మ పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 1203 మంది గైర్హాజరు

ఒంగోలు: ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు బుధవారం 1203 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. భౌతిక శాస్త్రం, ఆర్థిక శాస్త్రం పరీక్షలు జరిగాయి. జనరల్ విభాగంలో 17408 మందికి 16452 మంది, ఒకేషనల్ విభాగంలో 2567 మందికి 2230 మంది హాజరయ్యారని ఆర్ఐవో సైమన్ విక్టర్ తెలిపారు.

మహిళలకు సీఎం జగన్ పెద్దపీట



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మంత్రి మేరుగు, ఎంపీపీ



మహిళలకు చేయూత చెక్కు అందజేస్తున్న మంత్రి మేరుగు నాగార్జున, నాయకులు

● మంత్రి మేరుగు నాగార్జున

నాగులుప్పలపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలలో పెద్దపీట వేసి మహిళా పక్షపాతిగా సీఎం నిరూపించుకున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగు నాగార్జున అన్నారు. బుధవారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ చేయూత 4వ విడత సంబరాలలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి కుటుంబంలో అందరి అవసరాలు తీర్చడంలో ప్రాధాన్యత కలిగిన మహిళ ఆర్థిక స్థిరత్వంలో వెనుకబాటుతనాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి.. చేయూత పథకం ద్వారా వారికి లబ్ధిచేకూర్చి అర్హత కలిగిన మహిళల మొహాల్లో చిరునవ్వులు చిందించేలా చేశారన్నారు. ఇప్పటికే ఈ చేయూత పథకం ద్వారా లబ్ధిపొందిన మహిళలు చిరువ్యాపారాలు ప్రారంభించి కుటుంబాలకు చాలా ఆసరాగా ఉన్నారన్నారు. ఇంత మంచి పథకం తమ కోసం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి పాలనపై సంతోషం వ్యక్తం చేస్తూ తిరిగి ఆయననే ముఖ్యమంత్రిని చేసేందుకు మహిళలంతా ముక్తకంఠంతో నినదించడం చూస్తుంటే.. మహిళలపై ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనంగా ఉందన్నారు. నాగులుప్పలపాడు మండలంలో 4 విడతలలో రూ.24.50 కోట్లను చేయూత పథకం ద్వారానే లబ్ధిదారులకు జమ చేయడం జరిగిందన్నారు. ఇంత మంచి సంక్షేమ పథకాలను, దాంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ఈ ప్రభుత్వంపై చంద్రబాబు, అతని మిత్రపక్షాలు నిరంతరం విషం చిమ్మడం హేయమైన చర్యని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి అమలు చేస్తున్న పథకాలను తిడుతూనే.. తిరిగి అవే పథకాలకు పేర్లు మార్చి తాము అధికారంలోకి వస్తే అమలు చేస్తామని టీడీపీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మకుండా మనమంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి అండగా ఉండాలని కోరారు. నాలుగో విడత చేయూత చెక్కును మహిళల చేతికి అందించిన అనంతరం లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో లిడ్ క్యాప్ స్టేట్ డైరెక్టర్ కంచర్ల సుధాకర్, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, ఎంపీపీ నల్లమలపు అంజమ్మకృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, కూనం పూర్ణచంద్రరావు, ఓబుల్‌రెడ్డి, ఘట్టమనేని అశోక్, వజ్రం బాబు, ఎంపీడీఓ మహాలక్ష్మి, కందుల డానియేలు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదిస్తున్నారు



మోటుమాలలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

● ప్రభుత్వ భవనాలను ప్రారంభించిన ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి

కొత్తపట్నం: మండలంలో అభివృద్ధి పనులు, ప్రభుత్వ భవనాల ప్రారంభాన్ని చూసి ప్రజలు ఎంతో సంతోషంగా ఆశీర్వదిస్తున్నారని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. పలు ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవంలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని కె.పల్లెపాలెం, మోటుమాల, గుండమాల, ఆలూరు గ్రామాల్లో బాలినేని పర్యటించి భవనాలను ప్రారంభించారు. కె.పల్లెపాలెం సర్పంచ్ విశ్వనాథపల్లి ఆనందరావు ఆధ్వర్యంలో ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనం, రూ.20.80 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాన్ని టెంకాయలు కొట్టి పూజలు చేసి రిబ్బన్‌కట్ చేసి ఎమ్మెల్యే బాలినేని ప్రారంభించారు. గుండమాల పంచాయతీలో సర్పంచ్ కారాని జయరావు ఆధ్వర్యంలో రూ.43.60 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రరెడ్డితో కలిసి పూజలు చేసి రిబ్బన్ కట్ చేసి బాలినేని ప్రారంభించారు. మోటుమాల సర్పంచ్ పురిణి గోపి ఆధ్వర్యంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.9 లక్షలతో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని టెంకాయలు కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆలూరు సర్పంచ్ పూనూరు మాధవి, ఎంపీటీసీ సభ్యురాలు ఆరుమూళ్ల స్వాతి ఆధ్వర్యంలో రూ.9 లక్షలతో పూర్తి చేసిన ఎస్సీలకు డ్వాక్రా గ్రూపు బిల్డింగ్‌ను ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డితో కలిసి బాలినేని ప్రారంభించారు. అదేవిధంగా రూ.9 లక్షలతో మంజూరైన డ్వాక్రా బిల్డింగ్ నిర్మాణానికి టెంకాయలు కొట్టి భూమి పూజ చేశారు. రూ.8 లక్షలతో సైడు కాలువలకు భూమి పూజ చేశారు. అనంతరం హెల్త్ క్లినిక్ సెంటర్‌ను సర్పంచ్ పూనూరి మాధవి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలో 13 గ్రామ సచివాలయాలు, 13 రైతు భరోసా కేంద్రాలు, 11 హెల్త్ క్లినిక్ సెంటర్ల భవనాలను ప్రారంభించినట్లు తెలిపారు. సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లను కూడా ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వాయల మోహన్‌రావు, బలగాని శ్రీనివాసరావు, దొడ్ల రాజగోపాల్‌రెడ్డి, పూనూరి శైలేష్, పి.జానకిరామిరెడ్డి, డాక్టర్ వైష్ణవి, పీఆర్ ఏడీ కాకుమాను శివకృష్ణారావు, ఏఈ శేషగిరిరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

క్యాన్సర్‌కు అరుదైన ఆపరేషన్

● అరవింద్ హాస్పిటల్లో కుట్టు, కోత లేకుండా ఆపరేషన్ చేసిన వైద్యులు



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ నరేంద్ర, పక్కన డాక్టర్లు బ్రహ్మేశ్వరరావు, వెంకటేష్, భానుతేజ

ఒంగోలు టౌన్: స్థానిక అరవింద్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో క్యాన్సర్ వ్యాధికి రోగి త్వరగా కోలుకునేలా ఆధునిక పద్ధతిలో అరుదైన ఆపరేషన్ చేశారు. బుధవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ మండలపు నరేంద్ర ఆ వివరాలు వెల్లడించారు. పొదిలి సమీపంలోని ఓ గ్రామానికి చెందిన 52 ఏళ్ల మహిళకు కొద్దిరోజులుగా ఆకలి లేకపోవడం, వాంతులు, బరువు తగ్గిపోవడం తదితర సమస్యలతో బాధపడుతున్నారు. చికిత్స కోసం ఈ నెల 3వ తేదీ ఒంగోలు నగరంలోని అరవింద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు వచ్చారు. ఆమెకు ఎండోస్కోపీ చేయగా కడుపులోని చిన్నపేగులలో కణితి కనిపించింది. వెంటనే బయాప్సి టెస్ట్ చేయించడంతో అది క్యాన్సర్ అని తేలింది. అప్పటికే క్యాన్సర్ వ్యాధి ముదిరిపోయి 4వ స్టేజ్‌కు చేరుకున్నట్లు గుర్తించారు. ఆమెకు గ్యాస్ట్రో జెజునాస్టమి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. సహజంగా ఇలాంటి ఆపరేషన్లు పొట్టకోసి చేయాలి. ఈ పద్ధతిలో కుట్టు, కోత పడుతుంది. రక్తం కూడా ఎక్కువగా పోతుంది. అందుకే ఆమెకు ఆధునిక పద్ధతిలో కుట్టు, కోత లేకుండా ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ గైడెడ్ జెజునాస్టమి విత్ యాక్స్యూస్ ల్యాంప్స్ (ఈయూఎస్– జీజే) అనే నూతన పద్ధతి ద్వారా ఆపరేషన్ చేశారు. దాంతో రోగి రెండో రోజే కోలుకోవడమే కాకుండా మామూలుగా ఆహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నారు. ఇలాంటి ఆపరేషన్లు కేవలం హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాలలో మాత్రమే చేయడం జరుగుతుందని డా.నరేంద్ర తెలిపారు. జిల్లాలో ఇలాంటి ఆపరేషన్ చేయడం ఇదే తొలిసారని చెప్పారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ భానుతేజ, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.ఎం.బ్రహ్మేశ్వరరావు, ఎనస్థీషియన్ డా.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ టీయూసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా చొప్పర

ఒంగోలు: వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జిల్లాకు చెందిన చొప్పర వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్నను నియమిస్తూ వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

చీమకుర్తి: సంతనూతలపాడు మండలం మంగమూరులో తానిపర్తి శేషిరెడ్డి స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలుతో పాటు 4 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, 5 అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థులకు బుధవారం నోట్‌పుస్తకాలు, ఇతర బహుమతులు అందించారు. శేషిరెడ్డి తండ్రి పిచ్చిరెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శేషిరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన తండ్రి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శేషిరెడ్డి కుమారులు, హెచ్‌ఎం వెంకటేశ్వరరెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.